## భూదందాల రాష్ట్రీయ సమితి..!

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి**

**- రాజాపూర్ మండలంలో రైతు రుణమాఫీపై కాంగ్రెస్ దరఖాస్తుల ఉద్యమం**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** అన్నదాతలకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రైతుల రుణమాఫీ పథకం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని, బీఆర్ఎస్ అంటే భూదందాల రాష్ట్రీయ సమితి అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం రాజాపూర్ మండలంలో వివిధ గ్రామాల్లోని రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చి అనిరుధ్‌రెడ్డి ఆధ్వర్యంలో రుణమాఫీ దరఖాస్తులు తాసిల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల రుణమాఫీ అందజేస్తామని 2018 ఎన్నికల్లో హామీ ఇచ్చిన బీఆర్ఎస్ అధికారం చేపట్టాక పూర్తి స్థాయిలో అమలు చేయడంలేదన్నారు. నాలుగేండ్లు గడిచినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు వడ్డీలకు అప్పులు చేసి వాటిని తిరిగి చెల్లించకపోతున్నారని వాపోయారు. పంటలకు మద్దతు ధర లేక, అకాల వర్షాలకు పంటనష్టపోయి భూమినే నమ్ముకున్న రైతులు అప్పులపాలవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పర్యటనలో 800మంది రైతుల నుంచి రుణమాఫీ దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనిరుధ్‌తో కలిసి రుణమాఫీ దరఖాస్తుల ఉద్యమంలో పాల్గొన్న రైతులు

## ఈనెల 12న ఫైనాన్స్ కార్పోరేషన్ 2022,23 లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు : ఎంపిడిఓ

**కెటిదొడ్డి, ఏప్రిల్ 10 ప్రభావార్త :** మండల కేంద్రంలోని పలు బ్యాంకులవారిగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 12న హాజరు కావాలని ఎంపిడిఓ తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాచర్ల లబ్ధిదారులు (02),స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గట్టు లబ్ధిదారులు (13) మందిపై రెండు బ్యాంకులకు సంబంధించిన వారికి ఉదయం 11 గం.ల నుండి 12 గం.లవరకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.ఈ బ్యాంకులలో పరిధిలో గల వారికి మధ్యాహ్నం12 గం.ల నుండి 1 గం.ల వరకు ఇంటర్వ్యూలు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లబ్ధిదారులు (02) మొత్తం 40 మంది లబ్ధిదారులు ఉన్నారు. లబ్ధిదారులు ఇంటర్వ్యూకు వచ్చేటప్పుడు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పాన్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, రెండు ఫొటోలు అన్ని జిరాక్స్‌లు తప్పకుండా తీసుకుని రావాలని ఎంపిడిఓ తెలిపారు.

## ఘనంగా గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు..

**కల్వకుర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు స్వర్గీయ గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి 21 వర్ధంతి వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని ఎల్లికల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతి కార్యక్రమానికి మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, సుదర్శన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి కల్వకుర్తి పట్టణానికి చేసిన సేవలను కొనియాడారు. మచ్చలేని ప్రజా నాయకుడిగా పేరొందారని ఆయన తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోపిరెడ్డి రాంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఏజాస్, గోరటి శ్రీనివాసులు, ఎఎంసీ మాజీ డైరెక్టర్ షానవాజ్‌ఖాన్, మాజీ సర్పంచ్ రాములు, నాయకులు ప్రమోద్, భీంరెడి , దాచేపల్లి శ్రీనివాసులు, రమాకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్య, పీఈటీ రమేష్, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## రెండు పడకల గదుల జాబితాలో ఉన్న పేర్లను పరిశీలించి మున్సిపల్ చైర్మన్

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో రెండు పడకల గదుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితా ఎంపికలో అవకతవకలు లేకుండా అధికారులు చూడాలని గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ గద్వాల మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో అధికారులు వార్డు సభలను ఏర్పాటు చేశారు. రీ వెరిఫికేషన్ తరువాత రెండవ సారి వచ్చిన డబుల్ బెడ్ రూమ్‌ల జాబితాలో ఉన్న అర్హుల పేర్లను పరిశీలించి జాబితాలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లు వచ్చిన అర్హులకు త్వరలోనే లక్కిడిప్ ద్వారా తీసి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.



## పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ

**నవాబ్‌పేట,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** కాకర్లపహాడ్ గ్రామంలోని యుపిఎస్ స్కూల్ అదనపు గదుల నిర్మాణానికి వైస్ ఎంపిపి సంతోష్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగమ్మ, సిద్దోటం సర్పంచ్ జంగయ్య, మాజీ మైసమ్మ చైర్మన్లు పాశం గోపాల్, వెంకట్‌రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ కె. సంజీవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ అంకం ఆంజనేయులు, విద్యా కమిటి చైర్మన్ డి.గోపాల్, ఏఈ రాములు, స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్,వార్డు మెంబర్లు కృష్ణయ్య, ఆంజనేయులు, సత్యం, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మురగని మాధవులు, మాజీ సర్పంచ్ ఉషన్న, గ్రామ పెద్దలు పి. నర్సింలు, అశోక్‌రెడ్డి, బక్క బాలయ్య, మాసయ్య, సుదర్శన్, బాలయ్య, కనుమకల్లా వెంకటయ్య, అంబేద్కర్,రమేష్, చిన్నయ్య, నర్సింలు, రామస్వామి, మల్లేష్, రమేష్, వెంకట్‌రాములు,విఆర్ఎలు, యాదయ్య, మాసయ్య పాల్గొన్నారు.



## కొంగొత్త కొనగట్టుపల్లి..

**మొదటి పేజీ తరువాయి భాగం...**

కల్పన వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలిపారు.

**జాతీయ స్థాయిలో గుర్తింపు..**

ప్రజలకు సామాజిక భద్రతను కల్పించడంలో కొనగట్టుపల్లి మహ బూబ్‌నగర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే ప్రత్యేకతను చాటుకున్నది. వందశాతం సామాజిక భద్రత సాధించిన గ్రామ యంత్రాంగాన్ని మార్చి31,2023న హైదరాబాద్‌లో ఐటీ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతులమీదుగా అవార్డు అందు కోగా ఏప్రిల్7న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుల్లో తెలంగాణ నుంచి 8వ అవార్డును సొంతం చేసుకున్నది. కొనగట్టుపల్లిలో ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,2అంగన్‌వాడీ కేంద్రాలు, రహదారులు, తాగునీరు,మరుగుదొడ్లు,ఎపార్కులు ఇలా మౌలిక సదుపాయాలు ఉన్నాయి.

గ్రామ జనాభా 162 మందికి ఆసరా పింఛన్లు,9మందికి వికలాంగ పింఛన్లు, 1340 ఆయుష్మాన్, ఆరోగ్య శ్రీ కింద నమోదు,144మందికి గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం, ఉపాధి హామీ పథకం కింద 248 మందికి ఉపాధి,సాంఘిక, సంక్షేమ పథకాల కింద గ్రామంలో సుమారు 50లక్షల రూపాయల నిధులు ఖర్చు చేశారు. జాతీయ స్థాయిలో అవార్డు రావడంపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సర్పంచ్, కార్యదర్శి, ఎంపీడీవో, ఇతర మండల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. కొనగట్టుపల్లి పంచాయతీకి నజరానాగా రూ.30లక్షలు నిధులతో పెద్ద కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని అదనంగా నిధులు కూడా కేటాయిస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా 27 గ్రామపంచాతీలు ఉత్తమ పంచాయతీలుగా ఎంపికవ్వగా అందులో తెలంగాణకు 8 రావడం ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు రెండు రావడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ఇది జిల్లాకే గర్వకారణమని మంత్రి తెలిపారు.

## నేడు నర్వ మండలంలో కలెక్టర్ పర్యటన

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** రేపటి జిల్లా కలెక్టర్ నర్వ మండల పర్యటన సందర్భంగా అక్కడి స్థానిక ప్రజలు తమ ప్రజావాణి ఫిర్యాదులను అక్కడే ఇచ్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 11 తేదీన మంగళవారం జిల్లా కలెక్టర్ నర్వ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించనున్నారని ఈ సందర్భగా అక్కడి స్థానిక ప్రజలు తమ సమస్యలు ఉంటే అక్కడే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మధ్యాహ్నం నర్వ మండల తహసిల్దార్ కార్యాలయంలో 12 గం.ల నుండి 1 గం.ల వరకు ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. నర్వ మండలానికి సంబంధించిన భూ సమస్యలతో పాటు ఇతర ఫిర్యాదులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని నర్వ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ డబ్బులు వెంటనే ఇవ్వాలి

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 10 ప్రభావార్త :** జిల్లా కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు చేసుకున్న పేదలందరికి డబ్బులు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి బి. నరసింహులు, టౌన్ కార్యదర్శి బి. నరసింహులు, టౌన్ కార్యదర్శి కెంచె నారాయణ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఉన్నటు వంటి పేదలు ప్రభుత్వం ఇస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కొరకు దరఖాస్తు చేసుకుని సంవత్సరం నడుస్తున్నా అధికారుల నిర్లక్ష్యం వల్ల డబ్బులు రావడం లేదన్నారు. ఈ ప్రాంతంలో చాలామంది వాళ్ల పిల్లలకు పెళ్లిళ్లు చేసి మాకు సహకారంగా డబ్బులు వస్తాయని అప్పులు చేసి ప్రభుత్వం ఇస్తుందని అనుకుంటే అధికారులు మాత్రం



తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

చెప్పులరిగేలా తిప్పుతున్నారన్నారు. కార్యాలయాల్లో పని చేస్తున్న ఆపరేటర్లు లేరు కంప్యూటర్ పని చేయడం లేదని సమాధానం ఇస్తున్నారని పని మాత్రం కావడం లేదని నిరుపేదలైన ప్రజలు చాలా ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఒకపక్క ప్రభుత్వమే పేదలందరికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ డబ్బులు వెంటనే ఇస్తామని చెబుతున్నారు. కానీ సంవత్సరం గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్యం వల్ల డబ్బులు రావడం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికి డబ్బులు వెంటనే ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజి, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎ. నరసింహ, పార్టీ పట్టణ నాయకులు సాదిక్, సలీం, సతీష్, నరసింహ పాల్గొన్నారు.

# పరీక్ష పత్రాల లీకేజీలపై స్పందించని రబ్బరు స్టాంప్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి..

**-కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడికి యత్నించిన యూత్ కాంగ్రెస్ నాయకులు**

**కల్వకుర్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**10వ తరగతి పరీక్ష పత్రాల లీకేజీలపై నోరు మెదపని ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలంటూ, క్యాంప్ కార్యాలయాల ముట్టడికి యత్నించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ నాయకులు ముట్టడికి యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఉదయం నుంచే ఎమ్మెల్యే క్యాంప్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున క్యాంప్ కార్యాలయానికి చేరుకొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులుగా ఉండి కనీసం విద్యార్థుల భవిష్యత్తు పాడవుతుంటే రబ్బరు స్టాంప్‌ల్లా వ్యవహారిస్తూ కేసీఆర్ కీలు బొమ్మల్లాగా తయారై మౌన ప్రదర్శన చేస్తున్నారని విమర్శించారు. వెంటనే చేతగాని ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బాలరాజు, శ్రీనివాస్‌యాదవ్, వంశీ, కొండలుయాదవ్, సుదర్శన్, మాలిక్, శ్రీహరి, శ్రీనివాస్‌రెడ్డి, ఉదయ్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే క్యాంప్ ముట్టడికి యత్నిస్తున్న కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

# గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం..

**మూసపేట,ఏప్రిల్10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మూసపేట మండల పరిధిలోని పోల్కంపల్లిగ్రామంలో 44వ జాతీయ రహదారి నుండి పోల్కంపల్లికి రూ. 90లక్షల నిధులతో కూడి బిటిరోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే పోల్కంపల్లి గ్రామం నుండి కమల్‌దిన్పుర్ వెళ్లే రహదారిపై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నాలుగు కోట్ల 20 లక్షల వ్యయంతో నిర్మించబోయే పనులకు శంకుస్థాపన చేశారు. సంకల్మద్ది గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జాగృతి మహిళా భవనాన్ని ప్రారంభించారు. అలాగే ఆదర్శ మహిళ భవనం దగ్గర ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మూసాపేట గ్రామంలో 10 లక్షలవ్యయంతో నూతనంగా నిర్మించిన వాల్మీకి కమ్యూనిటి భవనాన్ని ప్రారంభించారు. మూసాపేట మండలానికి చెందిన 46మంది లబ్ధిదారులకు 46 లక్షల 5336 రూపాయల కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు, అలాగే 32 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 14 లక్షల 69వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మూసపేట మండలానికి చెందిన ఆరుమంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చిన మూడు లక్షల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. రైతువేదిక దగనగర ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో 29 రాష్ట్రాల్లో ఏ రాష్ట్రంలో జరగని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరుగుతున్నాయని తెలిపారు. ఈ రోజు గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందంటే ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతోనే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు గ్రామాలకు రోడ్లు లేవని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రోడ్లు లేని గ్రామాలు లేవని ముఖ్యమంత్రి చెబితేనే సాధ్యమైందని తెలిపారు. అనంతరం జానంపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎఎస్పి సుగురు నరసింహారెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



మహిళా సంఘాల సభ్యులతో ఎమ్మెల్యేఆల

# మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు భారీ మూల్యం చెల్లించక తప్పదు

**గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్.. మైనర్ నడిపిన వాహనానికి చలాన్ విధించిన ట్రాఫిక్ ఎస్సై**

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 10 ప్రభావార్త :** పట్టణంలో ఇకపై మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులు భారీ మూల్యం చెల్లించక తప్పదని గద్వాల ట్రాఫిక్ సబ్ ఇన్స్‌పెక్టర్ విజయభాస్కర్ తెలియజేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ చౌక్‌లో ట్రాఫిక్ ఎస్సై తన సిబ్బంది ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. మైనర్లు సైతం స్కూటీలు, బైక్ వాహనాలు నడుపుతున్నారని, సిసి కెమెరాల్లో పరిశీలించామని ఇది ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధమన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని, ఇకపై వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇవ్వడంకూడా నేరమేనని, ఇటువంటి వారి వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఎదురుగా వచ్చే వారి తప్పు లేకపోయినా వచ్చిరాని డ్రైవింగ్ వలన ఇద్దరికి గాయాలవుతున్నాయని తెలిపారు. గద్వాల ట్రాఫిక్ పోలీస్ అధికారులు ట్రాఫిక్ నియమాలపై తల్లిదండ్రులకు పదేపదే అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మరీ కౌన్సిలింగ్ ఇచ్చిన తీరు మార్చుకుని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకే వాహనాలు ఇచ్చి వెనకాల కూర్చుని మరి వాహనం నడిపిస్తున్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



వాహనం నడిపిన మైనర్లకు చలాన్ విధిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక రక్షణ చర్యలు..

**జాతీయ రహదారిపై పలు ప్రాంతాలను పరిశీలించిన డీఎస్పీ రంగస్వామి**

**ఇటిక్యాల,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** 44వ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాల్సిన రక్షణ చర్యలపై జిల్లా ఎస్పీ సృజన ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని బీచుపల్లి, కొండేరు, ఇటిక్యాల, కోదండపురం తదితర ప్రాంతాలలోని జాతీయ రహదారిపై డీఎస్పీ రంగస్వామి, సిఐ సూర్యనాయక్, హైవే అథారిటీ అధికారి భార్గవ్ పలువురు ఎస్సైలతో కలిసి జాతీయ రహదారి వెంట పరిశీలించారు. జిల్లాలో కృష్ణానది నుండి తుంగభద్ర నది వరకు 48 కి.మీ. మేర ఇటిక్యాల, కోదండపురం, మానోపాడు, ఉండవల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న 44వ జాతీయ రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్‌ను అందులో భాగంగా బీచుపల్లి, యాక్తాపూర్ ఎక్స్‌రోడ్, ఎర్రవల్లి ఎక్స్‌రోడ్డు,కొండేరు క్రాస్,ఇటిక్యాల స్టేజీ, కోదండాపూర్ క్రాస్, వేముల స్టేజీ, మనోపాడు స్టేజీ వద్ద, ఇతర ప్రాంతాల్లో 22 జంక్షన్‌లను డీఎస్పీ రంగస్వామి గుర్తించి స్వయంగా పరిశీలించారు. ఆయా జంక్షన్ ల జిల్లా ఎస్పీ సృజన సూచించిన ఆదేశాల ప్రకారం అక్కడ కొన్ని ఉన్నప్పటికి కొత్తగా ఏర్పాటు చేయాల్సిన పవర్ బ్లింకర్లు/ సోలార్ బ్లింకర్లు ఏర్పాటు, జంక్షన్ అహెడ్, స్పీడ్ లిమిట్, యుటర్న్, మీడియన్‌లో గ్యాప్, గో, రంబుల్ స్ట్రిప్స్, ఎడమరోడ్డు, కుడి రోడ్డు మొదలైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయుట,మధ్యస్థ జంక్షన్ ప్రదేశాలలో గ్యాప్ వద్ద బ్లింకర్స్ ఏర్పాటు, రిఫ్లెక్టివ్ పెయింట్‌తో సమీపించే రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్‌ను వేయడం, వాటికి పెయింటింగ్, లైటింగ్, అవసరమైన చోట ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం, రోడ్డుకు రెండు వైపులా రిఫ్లెక్టర్‌లతో బ్లాక్ స్పాట్స్ సైన్‌బోర్డును ఏర్పాటు చేయడం, రేడియం స్టిక్కర్‌లతో కూడిన జిగ్‌జాగ్ వాటర్ బారికేడ్‌లు ఏర్పాటు, రిఫ్లెక్టర్లతో రోడ్ మార్కింగ్ ఇవ్వడం, సర్వీసింగ్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం తదితర ఏర్పాట్ల గురించి డీఎస్పీ రంగస్వామి హైవే అధికారులకు నివేదిక ఇవ్వడం జరిగింది. దీనిపై వారు సానుకూలంగా స్పందించి పోలీస్ వారు ఇచ్చిన నివేదిక ప్రకారం త్వరలో చర్యలు చేపట్టడం జరుగుతుందని హైవే అథారిటీ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇటిక్యాల, కోదండపూర్, మానోపాడు ఎస్సైలు గోకారి, వెంకటస్వామి, సంతోష్, హైవే ఇంజనీర్ భార్గవ్ వారి సిబ్బంది పాల్గొన్నారు.




జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రహదారిపై పాయింట్లను తనిఖీ చేస్తున్న డీఎస్పీ రంగస్వామి.

## మన్యంకొండలో కళ్యాణ మండపం నిర్మాణం కోసం స్థలపరిశీలన..

**దేవరకద్ర,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మన్యంకొండల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద సోమవారం కళ్యాణమండపం నిర్మాణంకోసం సంబందిత అధికారులు స్థల పరిశీలన చేశారు.మన్యంకొండ వద్ద టీటీడి నిధులతో కళ్యాణమండపాన్ని నిర్మిస్తున్నారు. అయితే మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూ చన మేరకు దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్‌తో కలసి టీటీడి డీఈఈ పివి.నాగరాజు,ఏఈ జయలక్ష్మీలు కళ్యాణమండపం నిర్మాణంకోసం దేవస్థానం పరిసరాలలో స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ శ్రీనివాసరాజు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,ఓబులాయపల్లి సర్పంచ్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు..

**దేవరకద్ర,ఎప్రిల్ 10 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 1062 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2082 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1810 ధర పలికింది. అలాగే 163 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1789 ధర పలికింది. అతి తక్కువగా రూ.1511 ధర పలికింది. అలాగే 199 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ఆముదాలకు రూ.5859 ధర పలికింది. అతి తక్కువగా రూ.5709 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన అయిల్ ముత్యాలమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శేఖర్, రాఘవేందర్, యాదగిరి, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.



## దేవాలయాభివృద్ధికి రూ.50వేలు విరాళం

**వెల్దండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని ఉబ్బలగట్టుతాండ గ్రామ పంచాయతీలోని జానలగట్టుతాండ సోమసాథ్ ఆలయాభివృద్ధికి ఐకృత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్ని విధాల సహకరిస్తానని ఇచ్చిన హామీలో భాగంగా రూ. 50వేలను సోమవారం ఐకృత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి ఆలయాలాభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తౌర్య, హర్చంద్, మంగ్య, సజ్యా, కోత, తౌర్య, లాల్యతో పాటు తదితరులు ఉన్నారు.



## గొర్రెల పెంపకం దరఖాస్తుదారుల వెరిఫికేషన్

**కెటిదొడ్డి,ఏప్రిల్ 10 ప్రభావార్త :** మండల కేంద్రంలో రెండో విడత గొర్రెల పంపిణీ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వెరిఫికేషన్ సోమవారం నిర్వహించారు. మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహ్మద్ అజారన మొహిద్దిన్ ఇంటింటికి తిరిగి పర్యవేక్షించారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులు ఎవరైనా మణించి ఉంటే వారిని తొలగించాలని లిస్టులో ఉన్న పేర్లు మాత్రమే వెరిఫికేషన్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంగన్న, కుర్మ సంఘం సభ్యులు విష్ణుచిత్తుడు, ఆర్. వీరన్న, కె. ఆంజనేయులు, కొండయ్య పాల్గొన్నారు.



## మూసాపేట ఎస్సైగా విజయభాస్కర్

**మూసపేట,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మూసాపేట మండల ఎస్సైగా విజయభాస్కర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. మూసపేట ఎస్సైగా ఉన్న నరేష్ బదిలీపై నాగం కర్నూల్ విఆర్‌కు వెళ్లడంతో భూత్పూర్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై విజయభాస్కర్ మూసపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి బాధ్యతలు చేపట్టారు.



## ఎస్సైలను సన్మానించిన బిజెపి నాయకులు



**మూసపేట,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మూసపేట మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయభాస్కర్‌ను అలాగే బదిలీపై వెళ్తున్న ఎస్సై నరేష్‌లను సోమవారం బిజెపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి బాల నరసింహులు, రవిందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, గోవర్ధన్, మేధావులు, చెన్నయ్య, బాబురెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

# సీపీఆర్ విధానాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లాలి

## ప్రతి ఒక్కరూ సీపీఆర్ శిక్షణపై అవగాహన పెంచుకోవాలి : ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్


సీపీఆర్ విధానంపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మారిన జీవన విధానం, పెరిగిన ఒత్తిడితో ఈ మధ్య వయస్సుకు సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్ట్ కావడం, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదాల భారిన పడి నిముషాల వ్యవధిలో ప్రాణాలుకోల్పోతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో సీపీఆర్ కార్డియోపల్మోనరి రిససిటిషన్ ఆటోమెటిక్ ఎక్స్‌టర్నల్ డిజిబ్రిలేటర్ అనే ప్రాథమిక వైద్య చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడవచ్చున న్నారు. రాష్ట్ర ప్రభు త్వం అత్యవసర ప్రాథమిక వైద్య చికి త్స సీపీఆర్, ఏఈడీ శిక్షణను ఆశా వర్కర్లు, పోలీస్, మున్సిపల్ సిబ్బందికి శిక్షణ ఇస్తుందన్నారు. అందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం స్థానిక సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆశా,ఎఎన్ఎం, పోలీస్ సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌తో కలిసి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ సీపీఆర్‌చికిత్సపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, ఆశాలు, ఎఎన్ఎంలతో పాటు గ్రామాల్లో ఉన్నయువజన సంఘాల్లోని యువకులు శిక్షణలో భాగస్వాములు చేయాలన్నారు. కార్డియాక్ అరెస్ట్ కావడం, ప్రమాదంలో స్పృహ కోల్పోవడమంటే నాడీ వ్యవస్థ, ఊపిరి ఆగిపోయిన వారికి మాత్రమే జాగ్రత్తగా పరిశీలించి సీపీఆర్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రాణం కాపాడిన డాక్టర్‌ను దేవునితో సమానంగా చూస్తారన్నారు. అందుకే జిల్లాలో ప్రభుత్వ డాక్టర్లు ప్రజల నమ్మకాన్ని చురగొనాలని అకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మారిన ఆహార అలవాట్లు, జీవన విధానంలో అనేక మార్పులు చోటు చేసుకోవడంతో వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా గుండె సమస్యతో ఉన్నటుండి కుప్పకూలిపోతున్నారన్నారు. అలాంటి సమయంలో వారిని కాపాడేందుకు ఒకే ఒక్క పరిష్కారం సీపీఆర్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. జిల్లాలో విడతల వారిగా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర విభాగాలైన మెడికల్, పోలీస్, మున్సిపల్, శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి గ్రామ స్థాయి వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్, తాడూర్ ఎంపీపీ జి.శ్రీదేవి, వైద్యులు ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పోలీస్, ఫైర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి : వనపర్తి జిల్లా ఎస్సీ



**వనపర్తి క్రైమ్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 05 ఫిర్యాదుదారులు వచ్చారు. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి స్వయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకొని సంబందిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. 03 భూతగాదా ఫిర్యాదులు,01 భార్యభర్తల ఫిర్యాదులు, 01 పరస్పర గొడవల ఫిర్యాదులు మొత్తం ప్రజావాణిలో 05ఫిర్యాదులు స్వీక రించినట్లు ఆమె తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి


ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్

**వెల్దండ, ఏప్రిల్10 ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమస్యలను ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవడానికి వీలుంటుందన్నారు. ప్రజావాణిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తాగునీరు కూల్‌వాటర్ ఫ్రిజ్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పట్టణంలోని కొత్త బస్టార్ ఆవరణలో ఆర్టీసి ఎండి ఆదేశానుసారం ప్రయాణకులకు మెరుగైన సేవలు మరింత పెంచాలని ఉద్దేశంతో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసి డిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూల్ వాటర్ ఫ్రిజ్‌ను మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్టాండ్ అనేక ప్రాంతాల నుంచి ప్రయాణీకులు వచ్చిపోతూ ఉంటారని వేసవి తీవ్రత నేపథ్యంలో ప్రయాణీకుల కోసం ప్రత్యేకంగా బ్లూస్టార్ త్రాగు నీరు కూల్ వాటర్ ఫ్రిడ్జ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ టి.శ్రీను జములమ్మ, ఆలయ కమిటి డైరెక్టర్ కమ్మరి రాము,బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న,ఆర్టీసి డిఎం హెచ్ శ్రీనివాస్,అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్‌గౌడ్, హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీనివాసులు, కంట్రోలర్లు అండ్ గద్వాల టీం తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ



**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల హైస్కూల్, మాడ్రన్ హైస్కూల్, శ్రీసాయి హైస్కూల్ పరీక్ష కేంద్రాలను అడిషనల్ ఎస్పీ (డిఎఆర్) కె.నాగేంద్రుడు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉట్కూర్ మండలంలోని పులిమామిడి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పరీక్షా కేంద్రాన్ని డీఎస్పీ కె.సత్యనారాయణ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, పరీక్ష కేంద్రాల దగ్గర ఎవరు గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్ష కేంద్రం చుట్టు 100మీటర్ల వరకు ఎవరిని రానీయవద్దని పోలీస్ అధికారులకు సూచించారు. నారాయణపేట జిల్లాలోని వివిధ పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## దేవరకద్ర ఎస్సైగా వెంకటేష్



**దేవరకద్ర,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎస్సైగా కె. వెంకటేష్ సోమవారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు పని చేసిన ఎస్సై భగవంతరెడ్డి నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు కొత్త ఎస్సైగా వెంకటేష్ దేవరకద్రకు వచ్చి పదవి బాధ్యతలు చేపట్టారు.

# పల్లెపల్లెకు ఓబీసీ, ఇంటింటికి బీజేపీ

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పల్లెపల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీకార్యక్రమం బీజేపీ ఓబీసీ జిల్లా కన్వీనర్ బెన్నూరు ఆశన్న ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ ఆవరణలోని పలు కాలనీల్లో ఇల్లు ఇల్లు తిరుగుతూ బీజేపీ కేంద్ర పథకాలతో దేశ ప్రజలు లబ్ది పొందుతూ సంతోషంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం వస్తుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శ్రీశైలం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రధాని అయిన తరువాత బీసీలకు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. మోదీ పథకాలు దేశ వ్యాప్తంగా ప్రజలు వినోగించుకుంటున్నారని అన్నారు. ముద్రపియంఈ జీపీ రుణాల ద్వారా లబ్దిదారులు ఎన్నో వ్యాపారాలు చేసుకుంటూ సబ్సిడీ పొందుతున్నారు కానీ తెలంగాణ ప్రభుత్వం బీసీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు కేసీఆర్ ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు.రాజకీయంగా,సామాజికంగా, ఆర్థికంగా, బీసీలను కేసీఆర్ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు. చేతివృత్తులకు ఉండేటువంటి కార్పోరేషన్ వ్యవస్థ తీసివేసి బీసీలకు కేసీఆర్ అన్యాయం చేశాడని ఆరోపించారు. చాకలి,మంగలి, కుమ్మరి, కమ్మరి,గీత, నేత, తదితర చేతివృత్తిదారులకు కేసీఆర్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని తెలిపారు. దేశానికి ఒక బీసీ నాయకుడుని ప్రధాని చేసింది బీజేపీ పార్టీ అదే విధంగా రాష్ట్రంలో బీసీలకు సముచిత నాయకత్వం ఇచ్చింది బీజేపీ అని వారు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీ ని బలపర్చాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శ్రీశైలం, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చి బాబు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,ఓబీసీ మోర్చ మండల ఇంచార్జీ,మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు వెంకటరమణ, ఓబీసీ మోర్చ మండలప్రధాన కార్యదర్శి చక్రవర్తిగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రాంచందర్,యువమోర్చ మండలఅధ్యక్షుడు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

# నాలుగేళ్లుగా పదిసార్లు సర్వే.. పూర్తి కాని వైనం!

- ◆జిల్లా సర్వే అధికారుల నిర్లక్ష్యం దాదాపు వంద మందికి పైగా రైతుల భూమి భాగస్థుల జీవితాలతో ఆటలు..?
- ◆మేము సర్వే చేయడం మీకు నచ్చదని బలవంతంగా రిటన్ కాపీ రాయించుకున్న జిల్లా సర్వే అధికారులు?!


రైతులతో మాట్లాడుతున్న జిల్లా సర్వే అధికారులు నిర్మల బాయి, బాస్కర్

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని స్థానిక హన్వాహాడ్ శివారులో గల 3,4,5,6 భూమిలో దాదాపు 40 ఎకరాల్లో సర్వేకు గత నాలుగు సంవత్సరాలుగా రైతులు ఎన్నో సార్లు మండల సర్వేకు దరఖాస్తు చేసుకోగా సర్వేలో హద్దుల భాగంలో స్పష్టంగా లేకపోవడంతో జిల్లా సర్వే అధికారులకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోగా జిల్లా సర్వే అధికారులు ఎన్ని సార్లు సర్వే చేసిన హద్దుల బిందారీలు చూపడంలేదు. నమ చూపుతుంటే మరొక అధికారి అక్కడ కాదు అని చిన్నపాటి మాటలు అనుకున్నారు. అనంతరం జిల్లా సర్వే అధికారి నిర్మల బాయ్ రైతులతో మాట్లాడుతూ మేము సర్వే చేయడం మీకు నష్టం వస్తుందని చెప్పి రైతులతో రిటన్ కాపీ రాసివ్వమని బలవంతంగా రాయించుకొని మీ సమస్య ఏమైనా ఇక జిల్లా అధికారికి చెప్పుకోండి అని వెళ్లారు.

**గత నాలుగేళ్లగా సర్వే అధికారుల చుట్టూ తిరుగుతున్నాం...**



నేను నా తోటి రైతులు గత నాలుగేళ్లుగా సర్వే అధికారుల చుట్టూ తిరుగుతున్నాం. ఉదయం 12గంటల లోపు వచ్చి గంట సేపు నమ మాత్రంగా తిరిగి మధ్యాహ్నం అవ్వగానే మాకు సరైన హద్దులు చూపకుండా వెళ్తారు. అదేమని అడగగా రేపు వస్తాం అంటారు. గత కలెక్టర్ కు ప్రజావాణిలో మా గోడు చెపుకున్న మాకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఇప్పటికైనాఅధికారులు స్పందించి సర్వేసంపూర్ణంగా చేసి హద్దులు చూపాలని రిటైర్డ్ ఆర్మీ దేవరకొండ రాములు అధికారులను కోరారు.

-రిటైర్డ్ ఆర్మీ దేవరకొండ రాములు

**సర్వే అధికారులు కనీస బాధ్యత వహిస్తలేరు..**



సర్వే అదికారులు కనీస బాద్యతగా కూడా వహిస్తలేరు. రైతులపై పగపట్టినట్లు వ్యవహారిస్తున్నారు. నాలుగు సర్వే నెంబర్లు సర్వే చేయడానికి ఇంత టైం ఎందుకు తీసుకుంటున్నారో అర్థం కావడంలేదు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి సర్వే చేయాలని కుంచరవు రైతు బాలస్వామి అన్నారు.

- రైతు బాలస్వామి

# కలెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర పెన్షనర్ల నిరసన దీక్ష

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘాల పిలుపు మేరకు రాష్ట్ర పెన్షలర్లల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ అఖిల భారత పెన్షనర్ల ఫెడరేషన్, తెలంగాణ పెన్షనర్ల జేఏసీ పిలుపు మేరకు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ప్రధాన పది డిమాండ్‌లను పరిష్కరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కి చేరే విధంగా జిల్లా కలెక్టర్‌కి మెమోరాడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పెన్షనర్లు మాట్లాడుతూ ప్రతినెల 1వతేదీ లోపు పెన్షన్ జమ చేయాలని, నూతన పీఆర్సీ కమిటీని నియమించి పీఆర్సీ అమలు చేయాలని అన్నారు. పెన్షనర్లకు ఆర్టీసీలో 50% ప్రయాణ రాయితీ ఇవ్వాలని, రూ.398 వేతనంతో పనిచేసిన కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇచ్చి పెన్షనరీ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు బకాయిపడ్డ 3డీఆర్ లను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలోని పెన్షనర్ల అందరికి క్యాష్ లెస్ మెడికల్ ట్రీట్మెంట్ అన్ని కార్పోరేట్ హాస్పిటల్స్‌లో కల్పించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లందరికి ఆదాయ పన్ను నుండి మినహాయించాలని, న్యూ పెన్షన్ స్కీం ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను కొనసాగించాలని, పెన్షన్ కమ్యూటేషన్ 15ఏళ్లకు బదులుగా 12 ఏళ్లకే పరిమితం చేయాలని, పెన్షర్ల పెండింగ్ సమస్యలను సత్వరం పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సంఘం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు,వీరాచారి, వేణుచారి,రవీందర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎం.వేణుగోపాల్, కె.యోసేపు, ఎ.అగ్గిరాముడు, పెంటయ్య, చిన్న రాములు, రుద్రమదేవి, తదిలరులు పాల్గొన్నారు.


కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న జిల్లా పెన్షనర్ల సంఘం సభ్యులు


కలెక్టర్‌కి వినతిపత్రం అందిస్తున్న జిల్లా పెన్షనర్ల సంఘం సభ్యులు

# భగవద్గీత వక్రీకరణ పుస్తకాల విక్రయంపై ఫిర్యాదు

**తెల్కపల్లి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** గీత జ్ఞానామృతం అనే పుస్తకాన్ని హర్యానా నుంచి వచ్చిన కొంతమంది భాషరాని వ్యక్తులు, భగవద్గీతను తప్పుగా వక్రీకరించి తెలుగులో ముద్రించిన పుస్తకాలను అమ్ముతుండగా సోమవారం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఇతర హిందూ పరిషత్ సభ్యులు, చూసి, చదివి అవి అసలైన భగవద్గీత కాదని, అందులోఉన్న అంశాల పట్ల అభ్యంతరం తెలుపుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈ పుస్తకం అమ్ముతున్న వారిపై ఫిర్యాదు చేసినట్లు విశ్వహిందూ పరిషత్ తెల్కపల్లి ప్రఖండ అధ్యక్షులు కిశోర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర గ్రంథమైన భగవద్గీతను వక్రీకరించి, తమ సొంత ఆలోచనలు చేర్చుతూ, పుస్తకం ముద్రించి అమ్ముతున్న తీరును తీవ్రంగా ఖండించారు. ఇలాంటి అసత్య పుస్తకాలను చదవకూడదని, ఇది హిందుత్వంపైన జరుగుతున్న దాడిగానే భావిస్తున్నామని, ఇలాంటి నకిలీ పుస్తకాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అసలైన మన పవిత్ర గ్రంథాలను చదివి, మన భవిష్యత్ తరాలకు తెలియజేయాలని కోరుతూ వివేకానంద చౌరస్తాలో ఆ నకిలీ పుస్తకాలను చించివేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు శివకృష్ణ,రామకృష్ణ, రాము, శివకేశవులు, నరెంద్రచారి,సత్యం శివుడు,రమేష్, రుషి, చెన్నబాబు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


తప్పుడు వక్రీకరణ పుస్తకాలను చించి వేస్తున్న విహెచ్‌పి నాయకులు

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**వెల్దండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలో పల్గుతాండలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు పథకాన్ని సోమవారం సర్పంచ్ బక్యనాయక్‌తో కలిసి ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగుతు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండనున్నాయని, అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంజుల, వైద్య సిబ్బంది యాశామిన్ రమేష్, ఎఎన్ఎం పద్మ, నాయకులు గోపాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో వికలాంగులకు అన్యాయం

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పట్టణంలో వికలాంగులకు డబుల్ బెడ్ రూంల కేటాయింపుల్లో గుడివారు, ఇల్లులేని వారు ప్రజావాణిలో సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గతంలో తహసిల్దార్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు ఇచ్చామని వికలాంగులు తెలిపారు. వికలాంగులకు ఇళ్ల కేటాయింపుల్లో అధికారులు అన్యాయం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలో మంత్రి నిరంజన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చర్యలుతీసుకొని వికలాంగులకు ఇళ్లు కేటాయింపుల్లో న్యాయం చేయాలని వారు కోరారు.

## అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం

●మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ

**అమరచింత,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని అమరచింత మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ నాగ భూషణంగౌడ్ అన్నారు. సొమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని 2వ వార్డులో మహిళా సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అందత్వ నివారణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని దేశంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజ, కౌన్సిలర్లు మంగ లావణ్య,సింధూజ, ఆత్మకూర్ మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్ నాగభూషణం గౌడ్, కంటి వెలుగు వైద్య బృందం పాల్గొన్నారు.


కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్

## రంజాన్ పండుగకు వసతులు కల్పించాలి


మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందిస్తున్నా జామియా మీసద్ కమిటీ సభ్యులు

**అమరచింత,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ఈనెల 22న జరిగే రంజాన్ పండుగ పర్వదినం జరుపుకుంటున్న సందర్భంగా ఈద్గాలో వసతులు కల్పించాలని పట్టణ జామియా మజీద్ సదర్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజాకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భాల్లో ఈద్గాల్లో ఇరువైపులా రహదారులు పరిశుభ్రతగా ఉంచాలని త్రాగునీటి వసతి, కరెంటు సౌకర్యాలు, సయాజు చేసే ప్రాంతంలో టెంటు సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ జామియా మజీద్ కమిటీ సభ్యులు రఫీ, ఎన్,అయూబ్, కుతుబ్ సయ్యద్, పాష, దస్తగిరి, తౌఫిక్, బడేసా పాల్గొన్నారు.

## పగిలిపోయిన డ్రైనేజీ మ్యాన్‌హోల్

●పట్టించుకోని అధికారులు..

**వీపనగండ్ల,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 6వ వార్డులో గల డ్రైనేజ్ మ్యాన్ హోల్ పగిలి పోయింది. వివరాల్లోకి విళితే 6వ వార్డులోని మ్యాన్‌హోల్ పగిలి పోయి చాలా రోజులు అవుతుందని, ఇప్పటి వరకు అధికారులు పట్టించు కోవడం లేదు. మ్యాన్ హోల్ పగిలిపోవడం వలన వాహన దారులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. చిన్న పిల్లలకు కూడా దీని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారిగాని, గ్రామ పంచాయితీ వాళ్లు కానీ ఇప్పటి వరకు మ్యాన్ హోల్ గురించి పట్టించుకుని నాథుడేకరువయ్యా రని 6వవార్డు ప్రజలు అంటున్నారు. మ్యాన్ హోల్ వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని, దీన్ని త్వరగా బాగు చేయాలని 6వ వార్డు ప్రజలు కోరుకుంటున్నారు. రాత్రిపూట వాహనదారులకు సరిగా కనిపించకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు.


6వ వార్డులో పగిలిపోయిన మ్యాన్‌హోల్

## కంటివెలుగు శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ


వివరాలు అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.శ్రీనివాసులు

**వీపనగండ్ల,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కంటి చూపు సరిగ్గా ఉండాలని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.శ్రీనివాసులు సందర్శించారు. మండల కేంద్రంలోని బొల్లారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన సోమవారం సందర్శించారు. క్యాంపు ఆఫీసర్ డా.రియ నుంచి వివరాలు అడిగితెలుసుకొని తగు సూచనలు, సలహాలు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

**ఇటిక్యాల,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోదండపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో సెల్‌ఫోన్లు చేజార్చుకున్న ముగ్గురు వ్యక్తులకు వారి వారి సెల్ ఫోన్లు ట్రేస్ చేసి బాధితులకు సోమవారం కోదండపురం పోలీస్ స్టేషన్‌లో పోలీసులు అందజేశారు. రికవరీ అయిన ఫోన్లలో మోటో, ఒప్పో మరియు సాంసంగ్ మోడల్స్ ఉన్నాయని, బాధితులు సెల్‌ఫోన్లు తిరిగి తమ చేతికి అందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సెల్ ఫోన్లు రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించినటువంటి కోదండపూర్ పోలీస్ వారిని, జిల్లా ఐటి కోర్ సిబ్బందిని అభినందించడం జరిగింది.


పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను బాధితులకు అందిస్తున్న పోలీసులు

## బాధితుడికి ఆర్థిక సహాయం చేసిన టీఎంఆర్ యువసేన



దాసరి మొగులయ్యకు కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న టీఎంఆర్ యువసేన

**పెద్దమందడి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మోజర్ల గ్రామంలోని 6వ వార్డు మెంబర్ వాకిటి ఆంజనేయులు,అతని అనుచరులు అమ్మపల్లి ఉపసర్పంచ్ సి.ఆంజనేయులు ఆధ్వర్యంలో మేఘారెడ్డి తరుపున టీఎంఆర్ యువసేన తరుపున కిడ్నీలు ఫెయిల్ అయిన దాసరి మొగులయ్య కు రూ.5వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి కి దాసరి మొగులయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి మృతి



మతి స్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన దృశ్యం

**కెటిదొడ్డి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కెటిదొడ్డి గ్రామ శివారులోని గట్టు మండలం ఆలూరు గ్రామానికి చెందిన మతి స్థిమితం లేని కుర్వ దుబ్బన్న (75) ఆలూరు తన సొంత ఇంటి నుండి హనుమాన్ జయంతి నాడు బయటకు వచ్చాడని, అప్పటి నుండి కనిపించడం లేదని గమనించిన కుటుంబ సభ్యులు అక్కడక్కడ వెతికి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సోమవారం నాడు కెటిదొడ్డి గ్రామ శివారులో కుర్వ సురేష్ పొలం దగ్గర మృతి చెందాడు. గమనించిన పొలం దగ్గర పని చేసేందుకు వెళ్లే వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా కుమారుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారని ఎస్సై వి.వెంకటేష్ తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగి గుడిసె పూర్తిగా దగ్ధం



పూర్తిగా దగ్ధమైన గుడిసె

**లింగాల,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగి గుడిసె, వ్యవసాయ పనిముట్లు దగ్ధమైన సంఘటన మండలంలోని శాయిన్‌పేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కాగా గ్రామానికి తవిటి నర్సింహ వ్యవసాయ పొలంలో వైర్లు ఫేస్ టు ఫేస్ కావడంతో ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగి పక్కనే ఉన్న గుడిసెలో నిప్పులు పడడంతో గుడిసె పూర్తిగా దగ్ధమై అందులో ఉన్న వంటసామాన్లు, తిండి గింజలు, అదేవిధంగా పొలంలోని వ్యవసాయ పనిముట్లు పూర్తిగా కాలి బూడిదైనట్లు రైతు తెలిపాడు.ప్రభుత్వం తరపున ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

## మన్యంకొండలో కల్యాణ మండపం నిర్మాణం కోసం స్థలపరిశీలన

**దేవరకద్ర,ఎప్రిల్ 10 ప్రభాతవార్త:** మన్యంకొండల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద సోమవారం కళ్యాణమం డపం నిర్మాణంకోసం సంబందిత అధికారులు స్థల పరిశీలన చేశారు.మన్యం కొండ వద్ద టీటీడి నిధులతో కళ్యాణమండపాన్ని నిర్మిస్తున్నారు. అయితే మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచన మేరకు దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్‌తో కలసి టీటీడి డీఈఈ పివి.నాగరాజు,ఏఈ జయలక్ష్మీలు కళ్యాణమండపం నిర్మాణంకోసం దేవస్థానం పరిసరాలలో స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ శ్రీనివాసరాజు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,ఓబులాయపల్లి సర్పంచ్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,ఎప్రిల్ 10 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 1062 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.20 82 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1810 ధర పలికింది. అలాగే 163 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1789 ధర పలికిం ది. అతి తక్కువగా రూ.1511 ధర పలికింది. అలాగే 199 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ఆముదాలకు రూ.5859 ధర పలికింది. అతి తక్కువగా రూ.5709 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన అయిల్ ముత్యాలమ్మ అనారోగ్యం తో సోమవారం మృతి చెం దారు. విషయం తెలుసుకు న్న బీఆర్ఎస్ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్ మృతు రాలి కుటుంబాన్ని పరామ ర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శేఖర్, రాఘవేం దర్, యాదగిరి, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## దేవాలయాభివృద్ధికి రూ.50వేలు విరాళం

**వెల్దండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని ఉబ్బలగట్టుతాండ గ్రామ పంచాయ తీలోని జానలగట్టుతాండ సోమసాథ్ ఆలయాభివృ ద్ధికి ఐక్యత ఫౌండేషన్ చై ర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్ని వి ధాల సహకరిస్తానని ఇచ్చి న హామీలో భాగంగా రూ. 50వేలను సోమవారం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసా ద్‌రెడ్డి ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా వరప్రసా ద్‌రెడ్డి మాట్లాడుతూ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి ఆలయాలాభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తౌర్య, హర్చంద్, మంగ్య, సజ్యా, కోత, తౌర్య, లాల్యతో పాటు తదితరులు ఉన్నారు.

# బీసీ ఆత్మగౌరవ సభ కాదు..అది బీజేపీ సభ!

- మంత్రి చేసే అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక విమర్శలు
- తెలంగాణ ప్రభుత్వంలో బీసీ నాయకులకే అత్యధిక నామినేటెడ్ పదవులు
- బీసీ ఆత్మీయగౌరవ సభలో బీసీల అభివృద్ధి కోసం ఏం మాట్లాడారు?
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** బీసీ ఆత్మీయ గౌరవ సభ అని పెట్టి బీసీలు ఏ రకంగా అభివృద్ధి చెందాలి, ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనే అంశాలను మాట్లాడకుండా అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై ఇష్టానుసారంగా మాట్లాడడం ఏంటని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ ప్రశ్నించారు. బీసీల అభివృద్ధి గురించి ఏం మాట్లాడారో ప్రజలకు వివరిస్తారా అంటూ..గట్టుయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ బొల్లమోని లక్ష్మయ్య లు మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి నిరంజన్ రెడ్డి నివాస ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం పాటుపడితే తాము కూడా మద్దతు తెలుపుతామని,అభివృద్ధిని విమర్శించి రాజకీయాలు చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. బీసీల ఆత్మీయ గౌరవ సభ అంటూ పెట్టి ప్రతిపక్ష పార్టీలు వచ్చి కేవలం అధికార పార్టీని విమర్శించడం తప్ప అక్కడ మాట్లాడింది ఏం లేదని ఆత్మగౌరవ సభ అవుతుందా లేక ఏం సభ అవుతుందో నిర్వహించిన నిర్వాహకులకే తెలియాలని అన్నారు. 100%బీసీలకు ఎల్లప్పుడు మంత్రి నిరంజన్ రెడ్డి అండగా ఉంటారని, ఒక్క బీసీలకే కాదు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఆయన మద్దతు ఉంటుందని సామాన్య కార్యకర్తల నుండి మమ్మల్ని ప్రోత్సహిస్తూ పదవులు ఇవ్వడం జరిగిందని, అందరికి పదవులు రావడం జరిగిందని ఏ అవకాశం ఉన్న ముందుగా బీసీ లను ప్రోత్సహించే విధంగా మంత్రి నిరంజన్ రెడ్డి ముందుంటారని అన్నారు. నిజంగా బీసీ లపై మీకు ప్రేమ ఉంటే బీసీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తే అభివృద్ధి చెందుతారో అనే అంశాలను ప్రజలకు వివరించాలని అందుకు మేమంతా కూడా కలిసి వస్తామని అన్నారు. బీసీ ఆత్మీయ గౌరవ సభ అని పెట్టుకొని రాజకీయ విమర్శలు చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని తెలిపారు. గత 50ఏళ్లుగా జరగని అభివృద్ధి కేవలం గడిచిన నాలుగున్నర ఏళ్లలో అభివృద్ధి చేస్తుంటే అభినందించాల్సింది పోయి ఇష్టానుసారంగా మాట్లాడడం ఏంటని మరోసారి మంత్రిపై విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు. మీకు దమ్ముంటే కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్రానికి ఏం చేశారో నిగ్గదీసి అడగండని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పచ్చని పంటలు పండిస్తూ ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతున్న తరుణంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని అన్నారు. బీజేపీ నాయకులను బీసీ ఆత్మ గౌనవ సభలో కూర్చోబెట్టి బీసీ లకు అన్యాయం జరిగిందని మాట్లాడడం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ నాయకులకు అత్యధికమైన నామినేటెడ్ పదవులు కట్టబెట్టిన ఘనత సీఎం కేసీఆర్ ది అని గుర్తు చేశారు. ఈ సమావేశంలో గోపాల్‌పేట ఎంపీపీ సంధ్య, నాయకులు తిరుపతయ్య, కోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షతో డా.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకుంటున్న అగ్రకులస్థులు

**పెద్దమందడి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో డా.బాబా.సాహేబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు అడ్డుపడుతూ మాదిగల మధ్య చిచ్చు పెడుతున్న అగ్రకులస్థులు, గ్రామ నడిబొడ్డున మహనీయుల విగ్రహ ప్రతిష్టాపన కులవివక్షతతోనే అడ్డుకోవడం జరుగుతుందని నేటి సమాజం సిగ్గుపడే విధంగా గ్రామంలోని అగ్రకులాల వారి పెత్తనం నేటికి కొనసాగుతుందని కనీసం గ్రామంలో మాదిగలు గతంలో గుడిమెట్లు ఎక్కగా గుడిమెట్లను పాలతో శుద్ధి చేయడం జరిగిందని, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అట్రాసిటీ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, రాజనగరం రాజేష్ మాదిగ లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణిలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన జరిపించాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడగుంటపల్లి గ్రామంలో పోశమ్మ పండుగకు బోనాలు సమర్పించడానికి వెళ్లిన మాదిగ మహిళలకు గుడిలోకి కాకుండా వేరుగా రెండు బండలు వేసి బోనం సమర్పించండి అని కులవివక్ష చూపారని తెలిపారు. గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సును రద్దు చేయించిన చరిత్ర గ్రామ కులోన్మాదులకు దక్కిందని, ఊరిలోకి వచ్చిన బస్సులో మాదిగలు కూర్చున్న తరువాత ఎక్కడ అగ్రకులాల వారికి సీటు దొరకక బస్సులో నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుందోనని బస్సును సైతం రద్దు చేయించడం జరిగిందని అన్నారు. ఎస్సీ కాలనీలోకి వచ్చే దారిగుండా రెండు కరెంటు స్థంభాలు రొడ్డుపై అడ్డంగా ఉన్నవాటిని తొలగించకపోవడం కూడా కుల భావన ఉందికాబట్టే తొలగించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా వాటిని తొలగించాలని కోరారు. గతంలో బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం అనుకూలంగా మాట్లాడిన గ్రామ అగ్రకుల పెద్దలు నేడు వర్గాలుగా విభజించి బాబా సాహేబ్ అంబేద్కర్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం జరుగుతుందని అన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఊరిలో పెట్టనీయకుండా ఊరి బయటపెట్టుకోండి అని అంబేద్కర్ విగ్రహాన్ని సైతం అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల ఆత్మగౌరవం కోసం ఉద్యమం చేయాల్సిన పరిస్థితి కొందరు అగ్రకులస్థుల వారి వల్ల వస్తుందని కలెక్టర్ కు తెలిపారు. వారి వెంట కొమ్ము చెన్నయ్య మాదిగ,కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మాదిగ స్టేడెంట్ ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందిస్తున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు

# రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండవ విడత గొర్రెల పంపిణీ సన్నాహక సమావేశాన్ని జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గొల్ల కురుమ, యాదవుల కోసం సబ్సిడిలో గొర్రెలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీని ప్రభుత్వ నిబందనల మేరకు విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. అర్హులైన వారిని ఇప్పటికే గుర్తించడం జరిగిందని, అక్రమాలకు తావు లేకుండా యాదవ, కురుమ వర్గాలకు సజావుగా యూనిట్లను అందజేయాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న వారు మరణించినట్లయితే వారి నామిని వివరాలను సేకరించి వారికి అందేటట్లు చూడాలన్నారు. జిల్లాకు కేటాయించిన టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలానికి ఓ ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని, జిల్లాలో గుర్తించిన వాళ్లకు ఒక గుర్తింపు కార్డును ఇవ్వడం జరిగిందన్నారు. లబ్ధిదారులు నేరుగా బ్యాంకుకు వెళ్లి తమ వాటా ధనం కట్టవలసి ఉంటుందన్నారు. సొసైటీ వాళ్లతో సమావేశాలు నిర్వహించి పకడ్బందీగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.

సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్డీఓ రామచం దర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు పిడి డిఆర్‌డిఓ గోపాల్ నాయక్, జడ్పీ సీఈఓ జ్యోతి, కృష్ణమచారి, వెంకటేశ్వర్లు, మురళి,మున్సిపల్ కమిషనర్‌లు,ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# నిఖిత మృతిపై సిట్టింగ్ జడ్జిచేత సమగ్ర విచారణ జరిపించాలి

- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిపేట భాస్కర్

**తెల్కపల్లి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మున్ననూరు గురుకుల పాఠశాలలో మరణించిన నిచత మృతిపై సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) తెల్కపల్లి మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ తబితారాణికి వినతి పత్రం అందజేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 6న రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న నిచత ఉపాధ్యాయులు కొట్టడం వలన మరణించిందని నిచతది ఆత్మహత్య కాదని ముమ్మాటికి హత్యఅని కేసు తప్పుదోవ పట్టించడానికి ఆత్మహత్యగా చిత్రీకరించారని అన్నారు. నిచత మృతిపై సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించి హత్యకు కారకులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు నిచత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కొంగరి కాశన్న,సభ్యులు కృష్ణయ్య, తిరుపతయ్య,రాముడు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కెవిపిఎస్ నాయకులు

# పల్లెపల్లెకు ఓబీసీ, ఇంటింటికి బీజేపీ



ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పల్లెపల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీకార్యక్రమం బీజేపీ ఓబీసీ జిల్లా కన్వీనర్ బెన్నూరు ఆశన్న ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ ఆవరణలోని పలు కాలనీల్లో ఇల్లు ఇల్లు తిరుగుతూ బీజేపీ కేంద్ర పథకాలతో దేశ ప్రజలు లబ్ది పొందుతూ సంతోషంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం వస్తుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శ్రీశైలం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రధాని అయిన తరువాత బీసీలకు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. మోదీ పథకాలు దేశ వ్యాప్తంగా ప్రజలు వినోగించుకుంటున్నారని అన్నారు. ముద్రపియంఈ జీపీ రుణాల ద్వారా లబ్దిదారులు ఎన్నో వ్యాపారాలు చేసుకుంటూ సబ్సిడీ పొందుతున్నారు కానీ తెలంగాణ ప్రభుత్వం బీసీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు కేసీఆర్ ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు.రాజకీయంగా,సామాజికంగా, ఆర్థికంగా, బీసీలను కేసీఆర్ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు. చేతివృత్తులకు ఉండేటువంటి కార్పోరేషన్ వ్యవస్థ తీసివేసి బీసీలకు కేసీఆర్ అన్యాయం చేశాడని ఆరోపించారు. చాకలి,మంగలి, కుమ్మరి, కమ్మరి,గీత, నేత, తదితర చేతివృత్తిదారులకు కేసీఆర్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని తెలిపారు. దేశానికి ఒక బీసీ నాయకుడుని ప్రధాని చేసింది బీజేపీ పార్టీ అదే విధంగా రాష్ట్రంలో బీసీలకు సముచిత నాయకత్వం ఇచ్చింది బీజేపీ అని వారు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీ ని బలపర్చాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శ్రీశైలం, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చి బాబు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,ఓబీసీ మోర్చ మండల ఇంచార్జ్,మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు వెంకటరమణ, ఓబీసీ మోర్చ మండలప్రధాన కార్యదర్శి చక్రవర్తిగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రాంచందర్,యువమోర్చ మండలఅధ్యక్షుడు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# భగవద్గీత వక్రీకరణ పుస్తకాల విక్రయంపై ఫిర్యాదు



తప్పుడు వక్రీకరణ పుస్తకాలను చించి వేస్తున్న విహెచ్‌పి నాయకులు

**తెల్కపల్లి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** గీత జ్ఞానామృతం అనే పుస్తకాన్ని హర్యానా నుంచి వచ్చిన కొంతమంది భాషరాని వ్యక్తులు, భగవద్గీతను తప్పుగా వక్రీకరించి తెలుగులో ముద్రించిన పుస్తకాలను అమ్ముతుండగా సోమవారం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఇతర హిందూ పరిషత్ సభ్యులు, చూసి, చదివి అవి అసలైన భగవద్గీత కాదని, అందులోఉన్న అంశాల పట్ల అభ్యంతరం తెలుపుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈ పుస్తకం అమ్ముతున్న వారిపై ఫిర్యాదు చేసినట్లు విశ్వహిందూ పరిషత్ తెల్కపల్లి ప్రఖండ అధ్యక్షులు కిశోర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర గ్రంథమైన భగవద్గీతను వక్రీకరించి, తమ సొంత ఆలోచనలు చేర్చుతూ, పుస్తకం ముద్రించి అమ్ముతున్న తీరును తీవ్రంగా ఖండించారు. ఇలాంటి అసత్య పుస్తకాలను చదవకూడదని, ఇది హిందుత్వంపైన జరుగుతున్న దాడిగానే భావిస్తున్నామని, ఇలాంటి నకిలీ పుస్తకాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అసలైన మన పవిత్ర గ్రంథాలను చదివి, మన భవిష్యత్ తరాలకు తెలియజేయాలని కోరుతూ వివేకానంద చౌరస్తాలో ఆ నకిలీ పుస్తకాలను చించివేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు శివకృష్ణ,రామకృష్ణ, రాము, శివకేశవులు, నరెంద్రచారి,సత్యం శివుడు,రమేష్, రుషి, చెన్నబాబు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగున పడిన విద్యుత్ నియంత్రిక

### పట్టించుకోని విద్యుత్ అధికారులు



నిరుపయోగంగా విద్యుత్ నియంత్రిక

**మక్తల్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మక్తల్ మండల పరిధిలో చిన్న గోప్లాపూర్ గ్రామంలో రెండు సంవత్సరాల నుంచి విద్యుత్ నియంత్రికను పెట్టి దానికి కనెక్షన్ మర్చిపోయారు. నియంత్రిక చుట్టు ముళ్ల పొదలతో పూర్తిగా అల్లుకుపోయి ప్రమాదకరంగా మారింది. అలాగే నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఇళ్ల స్థలాలలో ఉన్నటువంటి స్థంభాలకు ఎలాంటి వైర్లు బిగించలేదు. తద్వారా ప్రజలు వారి ఇంటి కనెక్షన్లకు ప్లాట్లలో ఉన్న ఇండ్లకు కట్టెలు చెట్ల ద్వారా వైర్లను ఇష్టాసారంగా తీసుకుని విద్యుత్‌ను ప్రమాద భరితంగా వాడుకుంటున్నారు. వెంటనే స్పందించి వైర్లను బిగించి విద్యుత్ నియంత్రికను వాడుకలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## దేవరకద్ర ఎస్సైగా వెంకటేష్

**దేవరకద్ర,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎస్సైగా కె. వెంకటేష్ సోమవారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు పని చేసిన ఎస్సై భగవంతరెడ్డి నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు కొత్త ఎస్సైగా వెంకటేష్ దేవరకద్రకు వచ్చి పదవి బాధ్యతలు చేపట్టారు.